batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

4 సెప్టెంబర్ 2026
శుక్రవారం

ఈ నెల 5, 6, 12, 13 తేదీల్లో

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు

07



నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 5, 6, 12, 13 తేదీలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.



క్యాబినెట్ నుంచి

# కొండా సురేఖ బర్తరఫ్

### గవర్నర్‌కు సీఎం లేఖ


హైదరాబాద్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఇటీవల కాలంలో చర్చనీయాం శంగా మారిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కాంగ్రెస్ పార్టీ షాక్ ఇచ్చింది. ఆమెను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు లేఖ రాశారు. గత కొన్ని రోజులుగా ఢిల్లీలో ఉన్న సీఎం అక్కడ కాంగ్రెస్ పార్టీ పెద్దలతో చర్చించి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ గవర్నర్ కు సిఫారసు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఆగస్టు 19న మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను పార్టీ హైకమాండ్ సీరియస్ గా తీసుకుంది. కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలను మంత్రి సురేఖ ఖండించకపోవడం, అదే సమయంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన షోకాజ్ లకు సురేఖ తనకు తన కూతురు చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీరియస్ గా తీసుకుని మంత్రివర్గం నుంచి తొలగించాలని సిఫారసు చేసిన విషయం తెల్సిందే.

ఇటీవల కొండాసురేఖ తనను మంత్రివర్గం నుంచి తొలగిస్తారని తెలిసిన వెంటనే ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలను కలిసిన ప్రయోజనం లేకుండాపోయింది. ఢిల్లీలో మకాం వేసిన రేవంత్ రెడ్డి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించేలా చేయాలని ఒత్తిడి చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే కొండా సురేఖను రాజీనామా చేయాలని సూచించిన ఆమె ఖతారు చేయకపోవడంతో బర్తరఫ్ చేసినట్లు తెలిసింది.

### చిన్నారెడ్డిపై వేటు ,,,

### ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గా గద్వాల్ విజయలక్ష్మీ

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డిని ఆ పదవి నుంచి తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన గవర్నర్ కు లేఖ రాశారు. ఆగస్టు మాసంలో చిన్నారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీరియస్ గా తీసుకుంది. ఆయనను ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ ప దవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ సంఘం ఇచ్చిన సిఫారసు మేరకు పదవి నుంచి తొలగించారు. చిన్నారెడ్డి స్థానంలో ప్రస్తుతం రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మీని నియమించారు. మంత్రి కొండా సురేఖను మంత్రి ప దవి నుంచి తొలగిస్తే బీసీ మహిళగా తమ కూతురికి పదవి ఇవ్వాలని కేశవరావు ఢిల్లీలో ప్రయత్నాలు చేయగా క్యాబినెట్ హోదానే ఉన్న ప్రణాళికసంఘం వైస్ చైర్ పర్సన్ గా గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు నేరేళ్ళ శారదను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ కు సిఫారసు చేశారు. వరంగల్ కు చెందిన మాజీ ఎంపీ, మాజీ మేయర్ గుండు సుధారాణిని కుడా చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడాయి. రాష్ట్ర క్యాబినెట్ నుంచి బీసీ మహిళ మంత్రిగా ఉన్న కొండా సురేఖను పార్టీ నుంచి తొలగించిన కాంగ్రెస్ పార్టీ ముగ్గురు బీసీ మహిళలకు పదవులను కట్టబెట్టింది.



NOTE

- Hon'ble Chief Minister Sri A. Revanth Reddy has decided to drop Smt. Konda Surekha, Minister, from the Council of Ministers with immediate effect.
- A recommendation to this effect has been sent to the Hon'ble Governor already.
- Hon'ble Chief Minister has also decided to rescind the appointment of Dr. G. Chinna Reddy as Vice Chairman, Telangana Planning Board with immediate effect.
- In place of Dr. G. Chinna Reddy, Smt. Gadwal Vijayalakshmi has been appointed as Vice Chairman, Telangana Planning Board.
- Hon'ble Chief Minister has also approved the appointment of Smt. Nerella Sharada as Chairperson, Telangana State Commission for Women, Hyderabad.
- Hon'ble Chief Minister has also approved the appointment of Smt. G. Sudha Rani, Ex-M.P (RS) as Chairperson, Kakatiya Urban Development Authority (KUDA)



## చంచల్ గుడా -సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభం



హైదరాబాద్, బతుకమ్మ :హైదరాబాద్ నగరంలో అత్యంత కీలకమైన చంచల్‌గూడ-- సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఫ్లైఓవర్ డిజైన్లకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను పరిశీలించిన అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ఓపెన్ టాప్ జీపులో ప్రయాణిస్తూ ఫ్లైఓవర్‌ను పరిశీలించారు. రూ. 620 కోట్ల వ్యయంతో 3.2 కిలోమీటర్ల పొడవున నిర్మించిన ఈ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , మహమ్మద్ అజారుద్దీన్ , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , వేం నరేందర్ రెడ్డి , అసదుద్దీన్ ఓవైసీ , కె. రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### ఫారిన్ కాంట్రిబ్యూషన్ అమెండ్మెంట్ బిల్ జాయింట్ కమిటీ సభ్యుడుగా అర్వింద్ ధర్మపురి

07



వెబ్ డెస్క్, బతుకమ్మ : ఫారిన్ కాంట్రిబ్యూషన్ (రెగ్యు లేషన్) అమెండ్మెంట్ బిల్, 2026పై ఏర్పాటు చేసిన జాయింట్ కమిటీలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి సభ్యుడిగా నియమితులయ్యారు.



02

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను

# అసెంబ్లీలో ప్రస్తావిస్తాం

**విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా**

సూర్యాపేట, బతుకమ్మ:పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో అత్యంత ప్రాధాన్యంతో ప్రస్తావిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. మిర్యాలగూడ సభకు వెళ్తున్న కేటీఆర్ ను గురువారం ఎంజీ యూనివర్సిటీ వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులు కలిసి తమ సమస్యలను విన్నవించారు.పాలిటెక్నిక్ కళాశాలల భూములు, విద్యా సంస్థల భవిష్యత్తు, సాంకేతిక విద్యకు సంబంధించిన అంశాలను విద్యార్థులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రావాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థుల సమస్యలను టాప్ ప్రయారిటీగా తీసుకుంటామని తెలిపారు.

ఎస్ఆర్ఆర్‌కే డిగ్రీ కళాశాలలో

# ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ




- చదువే సర్వస్వం.. విద్యతోనే ఉన్నత శిఖరాలు
- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.
- విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేసిన ఎమ్మెల్యే పోచారం.



07

బాన్సువాడ బతుకమ్మ: బాన్సువాడలోని ఎస్ఆర్ఆర్‌కే డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో సందడి చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల నయవంచన పాలనను

# ప్రజల్లో ఎండగడతాం..

నిషేధిత జాబితా పేరుతో ప్రైవేట్ భూముల

యాజమానులకు వేధింపులు

ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

02



బతుకమ్మ

4 సెప్టెంబర్ 2026 శుక్రవారం

# కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగ విధ్వంసం, రైతు ధగా..!





ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతేడ్చిన రాజ్యం..
ఎన్నడూ బాగుపడదు

కేసీఆర్ పాలనలో రైతు రాజు..
కాంగ్రెస్ పాలనలో రైతు అదొగతి పాలు

ఉరూర పెట్టిన కాంగ్రెస్ గ్యారంటీల బాకీ కార్డు'

ఫ్లెక్సీలను తీసేస్తే తిరగబడండి..
మీ పక్షాన నేనే ముందుంటా..

కేసీఆర్ తెచ్చిన కాళేశ్వరం, ఎస్సారెస్పీ పునర్జీవ పథకాన్ని రాజకీయ కక్షతో పక్కనపెడతారా?

ముదనష్టపు యూరియా యాప్‌లను వెంటనే రద్దు చేయాలి.

సముద్రం పాలవుతున్న గోదావరి జలాలు..

కాళేశ్వరం పంపులు ఆన్ చేసి చెరువులను నింపలేరా?

రైతుబీమా ప్రీమియం చెల్లించకుండా అన్నదాతల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్

కాంగ్రెస్ సర్కార్‌పై కదంతొక్కిన వేలాది మంది అన్నదాతలు

బాల్కొండ కానిస్టెన్సీ లో రైతు సదస్సు సక్సెస్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

వేల్పూర్ , బతుకమ్మ :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం తీవ్ర విధ్వంసానికి గురవుతోందని, గత కేసీఆర్ ప్రభుత్వంలో రైతు రాజుగా బతికితే ప్రస్తుత రేవంత్ రెడ్డి పాలనలో తీవ్ర దగా, మోసానికి గురవుతున్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

రైతేడ్చిన రాజ్యం  ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఎన్నడూ బాగుపడదు అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా విశ్రమించేది లేదు అని 1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై వేల్పూర్ ఠ రోడ్ వద్ద  ఏర్పాటు చేసిన రైతు సదస్సులో రేవంత్ రెడ్డి సర్కార్ పై వేముల నిప్పులు చేరిగారు.

వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా తరలిరావడం ప్రభుత్వ విధానాలపై అన్నదాతల్లో గూడుకట్టుకున్న తీవ్ర అసంతృప్తికి, ఆగ్రహానికి నిదర్శనమని పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో పల్లెబాట, సకల జనుల సమ్మె ద్వారా గ్రామాల్లో తిరిగినప్పుడు కరెంట్ కోతలు, కాలిపోయిన మోటార్లు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లతో రైతులు పడ్డ గోసను స్వయంగా చూశామని ఆయన గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన ఏడాదిన్నర కాల వ్యవధిలోనే కేసీఆర్ ప్రభుత్వం అద్భుతం చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత, నాణ్యమైన వ్యవసాయ విద్యుత్ అందించిందన్నారు.



బాల్కొండ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల్లేకుండా 18 సబ్‌స్టేషన్లు, 45 భారీ (5ఎం వి ఏ ) పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి మౌలిక వసతులు పటిష్టం చేశామన్నారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ మళ్లీ పాత చీకటి రోజులను తీసుకువచ్చిందని, రోజుకు కనీసం 11 గంటల విద్యుత్ కూడా సక్రమంగా ఇవ్వలేక పదేపదే కోతలు విధిస్తూ అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు .

కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టే ఎవరూ అడగకుండానే 'మిషన్ కాకతీయ' పథకం తెచ్చి రాష్ట్రవ్యాప్తంగా 45 వేల చెరువులను బాగు చేయించారని తెలిపారు.

బాల్కొండ పరిధిలోని కప్పలవాగు, పెద్దవాగులపై 45 కిలోమీటర్ల మేర ప్రతి 2 కి.మీ.కు ఒకటి చొప్పున 22 చెక్‌డ్యాంలను నిర్మించడమే కాకుండా, కాంట్రాక్టర్లతో మాట్లాడి ప్రభుత్వ డిజైన్ (2.5 మీటర్లు) కన్నా మరో 2-3 ఫీట్ల అదనపు ఎత్తుతో ఉచితంగా నిర్మింపజేసి భూగర్భ జలాలను పెంపొందించామన్నారు. ఇటీవల భారీ వర్షాలకు వచ్చిన వరద వళ్ళ రెండు మూడు చోట్ల మట్టికట్టలు తెగితే వాటికి రూ. 10-20 లక్షలు కేటాయించి పటిష్టం చేయాల్సింది పోయి, కుకునూర్ , సుంకెట్, మోతె, గాండ్లపేట్, పచ్చల నడ్కూడ తదితర ప్రాంతాల్లో చెక్‌డ్యాంలను సగానికి సగం కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని ఆక్షేపించారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి కొరత శాశ్వతంగా తీర్చడం కోసం కేసీఆర్ రూ. 1,900 కోట్ల భారీ వ్యయంతో 'ఎస్సారెస్పీ పునర్జీవ పథకం' (రివర్స్ పంపింగ్) పూర్తి చేశారని గుర్తుచేశారు.

ప్యాకేజీ-21 ద్వారా సారంగాపూర్, మెంట్రాజ్‌పల్లి పంప్‌హౌస్‌ల నిర్మాణాలు, భారీ పైప్‌లైన్లు పూర్తి చేసి వాగుల్లోకి కాళేశ్వరం నీటిని తెప్పించి చూపించామన్నారు. ప్రస్తుతం పోచంపాడులో 42 టీఎంసీల నీరు నిల్వ ఉన్నప్పటికీ, కప్పలవాగు, పెద్దవాగులకు నీరు విడుదల చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ వద్ద రెండు పిల్లర్లు కుంగితే, ఏజెన్సీ బాగుచేస్తామని చెప్పినా రాజకీయం కోసం రెండేళ్లుగా కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చి గోదావరి జలాలను సముద్రం పాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. వేముగంటి లిఫ్ట్ ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనానికి గురైతే ఏడాదిన్నరగా బిగించలేదని, గట్టిపొడిచినవాగు,లక్ష్మి, నవాబ్ లిఫ్ట్ , గుత్ప లిఫ్ట్ , బోదేపల్లి లిఫ్ట్ , వేంపల్లి లిఫ్ట్ , చౌట్పల్లి హన్మంత్ రెడ్డి లిఫ్ట్ ,జలాల్‌పూర్ ఫేజ్-2 మోటార్లను పట్టించుకునే నాథుడే లేడని ఆరోపించారు.

గతంలో క్వింటాల్‌కు 2-3 కిలోల తరుగు తీస్తేనే "రైతుపై తాలు తీస్తే తోలు తీస్తా" అని కేసీఆర్ హెచ్చరించేవారని, నేడు కాంగ్రెస్ హయాంలో ఏకంగా 10 నుంచి 19 కిలోల వరకు అడ్డగోలుగా తరుగు తీస్తున్నారని ఆరోపించారు. ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారం రోజుల్లో డబ్బులేసిన కేసీఆర్ వ్యవస్థను ధ్వంసం చేసి, నేడు రైతులను నెలల తరబడి రోడ్లపై పడిగాపులు కాసేలా చేశారన్నారు. ఎరువుల కోసం ఉమ్మడి రాష్ట్రం నాటిలాగా రైతులు చెప్పులు, పాస్‌బుక్కులు క్యూలైన్లలో పెట్టాల్సిన పరిస్థితిని తెచ్చారని విమర్శించారు. ఎరువుల కొరతను కప్పిపుచ్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై 'ముదనష్టపు మొబైల్ యాప్‌ల' విధానాన్ని తెచ్చి రైతులను మీ-సేవా కేంద్రాల చుట్టూ తిప్పుతున్నాయని, ఈ యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి సొసైటీలు, దుకాణాల ద్వారా నేరుగా పుష్కలంగా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.



రూ.2 లక్షల రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేసుకుంటున్నారని, సభలో పాల్గొన్న రైతుల్లో చాలామంది రైతులు చేతులెత్తి తమకు రుణమాఫీ కాలేదని నినదించడమే ఇందుకు నిదర్శనమన్నారు.

ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి, పాత రూ. 10 వేల రైతుబంధును కూడా ఎగ్గొట్టారని, ఎన్నికల కోసం ఎకరం, రెండెకరాలంటూ విడతలవారీగా మోసం చేస్తున్నారని తెలిపారు.

వరి ధాన్యానికి రూ. 500 బోనస్ అని చెప్పి ఇప్పుడు కేవలం సన్న వడ్లలో ఏడు రకాలకే పరిమితం చేసి తప్పించుకునే కుట్ర చేస్తున్నారన్నారు. ఎకరానికి 25 క్వింటాళ్ల చొప్పున ఆరు పంటలకు కలిపి ఎకరానికి రూ. 75,000, నాలుగు ఎకరాలున్న రైతుకు రూ. 3 లక్షల బోనస్ బాకీ పడ్డారని లెక్కగట్టారు.

రుణమాఫీ రూ. 2 లక్షలు, బోనస్ రూ. 3 లక్షలు, రైతు భరోసా బకాయిలు రూ. 1 లక్ష కలిపి..4 ఎకరాలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 6 లక్షల మేర బాకీ ఉందని స్పష్టం చేశారు.

ప్రభుత్వ బాకీలను ఎండగడుతూ గ్రామాల్లో పెడుతున్న ఫ్లెక్సీలను చూసి కాంగ్రెస్ నాయకులకు భయం పట్టుకుందని, మంత్రి సుదర్శన్ రెడ్డి ఒత్తిడితో అధికారులు, పోలీసులు ఫ్లెక్సీలను తీసేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీల వైఫల్యాన్ని ఎండగట్టడం ప్రజాస్వామ్య హక్కని,పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా రైతుల పక్షాన ఉండాలని జిల్లా సీ. పి కి ఎమ్మెల్యే సూచించారు.గ్రామాల్లో ఫ్లెక్సీలను తొలగించాలని చూస్తే ప్రజలు, రైతులు, కార్యకర్తలు ఐక్యంగా తిరగబడాలని, అవసరమైతే తానే స్వయంగా వచ్చి అడ్డుకుంటానని, కేసులు పెడితే తనపైనే పెట్టుకోవాలని స్పష్టం చేశారు. రైతు సదస్సులో రైతుల ఆమోదం తో ఏకగ్రీవంగ పలు ప్రధాన డిమాండ్లను ఆమోదించారు. ఇందులో భాగంగా 1. షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ తక్షణమే రూ. 2 లక్షల వ్యవసాయ రుణమాఫీ వర్తింపజేయాలని,2.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎకరానికి రూ. 15,000 పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టిన పాత బకాయిలతో సహా పూర్తిస్థాయిలో రైతుల ఖాతాల్లో జమ చేయాలని,3. రూ. 500 బోనస్, పాత బకాయిలు గత ఆరు సీజన్లలో పండించిన పంటలకు బోనస్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు, రాబోయే సీజన్లలో అన్ని పంటలకూ క్వింటాల్‌కు రూ. 500 బోనస్ చెల్లించాలని, 4. 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ లో-వోల్టేజ్ సమస్యలు లేకుండా గత బీఆర్ఎస్ పాలన తరహాలోనే రైతులకు నిరంతరాయంగా 24 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరా చేయాలని ,5. రైతులను గందరగోళానికి గురిచేస్తున్న మొబైల్ యూరియా యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పీఏసీఎస్ సొసైటీలు, డీలర్ల వద్ద నేరుగా ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని,6. కాళేశ్వరం, ఎస్సారెస్పీ పునరుద్ధరణ: కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను వెంటనే ఆన్ చేసి అన్నారం, సుందిళ్ల మీదుగా ఎల్లంపల్లికి నీటిని తరలించాలని, అక్కడి నుంచి ఎస్సారెస్పీ పునర్జీవ పథకం పంపుల ద్వారా శ్రీరాంసాగర్‌ను, వరద కాలువను నింపాలని, 7. సాగునీటి విడుదల, లిఫ్టుల పునరుద్ధరణలో భాగంగా ఎస్సారెస్పీ లక్ష్మీ కెనాల్ గేట్లను ఎత్తి ఆయకట్టుకు నీరివ్వాలని, చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి లిఫ్ట్, బోదేపల్లి, వేంపల్లి, నవాబ్, గుత్ప ఎత్తిపోతల పథకాలను నడిపించి వాటి పరిధిలోని చెరువులన్నింటినీ నింపాలని, ప్యాకేజీ-21 ద్వారా సారంగాపూర్, మెంట్రాజ్‌పల్లి మోటార్లను ఆన్ చేసి కప్పలవాగు, పెద్దవాగుల్లోకి తక్షణమే నీటిని విడుదల చేయాలని, 8.గత నెల 13తో గడువు ముగిసిన రైతుబీమా ఇన్సూరెన్స్ ప్రీమియంను ప్రభుత్వం వెంటనే చెల్లించి అన్నదాతల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా రక్షణను పునరుద్ధరించాలని ప్రధాన డిమాండ్లను ఆమోదించారు.

రైతు బలపడితేనే తెలంగాణ బలపడుతుందని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని, ఎన్నికల హామీలు లొడలొడ మాటల్లో కాకుండా చేలల్లో ఫలితాల రూపంలో కనిపించాలని వేముల స్పష్టం చేశారు. రైతుల తరఫున ఆమోదించిన ఈ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాతలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు కే. ఆర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, పీఏసీఎస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వేలాది మంది రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల నయవంచన పాలనను ప్రజల్లో ఎండగడతాం

ఇందూర్, బతుకమ్మ:కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల నయవంచన పాలనలో జరిగిన మోసాలను ప్రజల్లో ఎండగట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో  నిరసన కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు, భూములకు రక్షణ లేకుండా పోయిందని గణేష్ బిగాల మండిపడ్డారు. ముఖ్యంగా 22ఏ నిషేధిత జాబితాలో ప్రైవేట్ భూములు చేరడం వల్ల రైతులు, భూయజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 22ఏ జాబితాలో భూములు చేరడంతో వాటిని అమ్ముకోవడం, కొనుగోలు చేయడం, బ్యాంకుల్లో తాకట్టు పెట్టడం వంటి లావాదేవీలు నిలిచిపోతున్నాయని తెలిపారు.1908 రిజిస్ట్రేషన్ చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు వంటి రక్షించాల్సిన భూములను నిషేధిత జాబితాలో ఉంచే ఉద్దేశం ఉందని, అయితే ప్రైవేట్ వ్యక్తుల భూములను కూడా అందులో చేర్చడం అన్యాయమని అన్నారు.2026 ఫిబ్రవరిలో లక్షల ఎకరాల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన వ్యవహారంలో అవసరమైన భూములను కాకుండా, అనేక ప్రైవేట్ భూములను కూడా జాబితాలో చేర్చారని గణేష్ బిగాల ఆరోపించారు. ప్రభుత్వ భూములను రక్షించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టులు సూచిస్తున్న సందర్భంలో, అధికారుల వైఫల్యాల కారణంగా ప్రైవేట్ భూములు 22ఏలో చేరితే దాని బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. మంత్రి హోదాలో ఉన్న వ్యక్తులు సైతం తమ ఇళ్లు, భూములు 22ఏ జాబితాలో చేరాయని చెబుతున్నారంటే రాష్ట్రంలో భూ రికార్డుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. తాను సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న గృహం కూడా 22ఏ జాబితాలో ఉన్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.అధికారుల తప్పిదాలకు ప్రజలను బాధ్యులను చేసి, ఇప్పుడు వారు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి కల్పించడం సరికాదన్నారు. తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించుకోవడానికి దరఖాస్తులు చేసుకుని, అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసిందని గణేష్ బిగాల గుర్తు చేశారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కూల్చివేతల భయాన్ని సృష్టిస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని గణేష్ బిగాల అన్నారు. కంటేశ్వర్



ఆలయ భూముల విషయంలో ఏం జరుగుతోంది? అసైన్మెంట్ భూముల పరిస్థితి ఏమిటి? గూపన్‌పల్లిలోని వక్ఫ్ భూములను 22ఏలో ఎందుకు చేర్చలేదు? ఏ ఉద్దేశం తో చేర్చలేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రక్షించాల్సిన భూములను వదిలిపెట్టి, సామాన్య ప్రజలు ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న ప్రైవేట్ భూములను 22ఏలో చేర్చడం వెనుక ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బోధన్ పట్టణంలో దాదాపు 40 శాతం భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు తమ భూములను అమ్ముకోలేక, కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గణేష్ బిగాల తెలిపారు.భూమి అనేది సామాన్య ప్రజల జీవితకాల సంపాదన అని, అలాంటి ఆస్తులపై ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరించడం వల్ల వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.బీఆర్ఎస్ ఎక్కడ ఉందని ప్రశ్నించే వారికి ఈరోజు ధర్నానే సమాధానం అన్నారు. ఈ నిరసనలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్, మాజీ నుడా చైర్మెన్ ప్రబాకర్ రెడ్డి , నగర అధ్యక్షుడు సిర్పరాజు, నాయకులు  సుజీత్ సింగ్ ఠాకుర్, సత్య ప్రకాష్, నవిద్ ఇక్బాల్, దండు చంద్రశేఖర్, సదానందం, రంగు సితారం, మాకు రవి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తాం

ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇచ్చే వరకు, సమస్యపై పూర్తి స్పష్టత వచ్చే వరకు వదిలిపెట్టబోమని విద్యార్థులకు హామీ ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్న ప్రాంతాల్లోని విలువైన భూములపై ప్రభుత్వ దృష్టి ఉందనే ఆందోళనను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సాంకేతిక విద్యను మరింత బలోపేతం చేసే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్మనీ తరహాలో చదువుతోపాటు పని అనుభవం పొందే డ్యూయల్ ప్రోగ్రామ్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, ప్రాక్టీస్ స్కూల్స్ వంటి విధానాలను అమలు చేసే అవకాశాలు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.విద్యార్థులకు మెరుగైన సాంకేతిక నైపుణ్యాలు అందించే విధానాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ గట్టిగా మాట్లాడుతుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు



# విద్యార్థినులకు యూనిఫాంలు పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్





**విద్యార్థినుల ఆరోగ్యమే లక్ష్యం..**

**హెచ్‌పీవీ టీకాల పంపిణీ.**

బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జెడ్‌పీహెచ్‌ఎస్ బాయ్స్ సీయూపీఎస్ పాఠశాలలో విద్యార్థినులకు పాఠశాల యూనిఫాంలు, హెచ్‌పీవీ క్యాన్సర్ నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు యూనిఫాంలు అందజేయడంతో పాటు వైద్య సిబ్బంది ద్వారా హెచ్‌పీవీ టీకాలు వేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, కౌన్సిలర్లు మహ్మద్ ఖాలిక్, నార్ల నందకిశోర్, కోఆప్షన్ సభ్యులు కాసుల రోహిత్, కమర్ సుల్తానా, గౌస్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మన్సూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు యూనిఫాంలు అందజేసి, హెచ్‌పీవీ వైరస్ వల్ల కలిగే క్యాన్సర్‌ను నివారించేందుకు టీకా ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం

## మెడికవర్ హాస్పిటల్స్ జనరల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ ఆనంద్ మాలు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:జీవనశైలి వ్యాధులకు పోషకాహార లోపమే మూలం.నేటి జీవనశైలిలో సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల టైప్-2 మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (బీపీ), గుండె సంబంధిత సమస్యలు, ఊబకాయం వంటి వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని మెడికవర్ హాస్పిటల్స్ జనరల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ ఆనంద్ మాలు అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించే "జాతీయ పోషణ వారోత్సవాల" (చీఢఅశీఱఖశ్రీ చీబ్‌తీఱఅశీఅ ఔవవస) సందర్భముగా, నిజామాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రజలకు పోషకాహార ప్రాముఖ్యతపై ఆహార అలవాట్లపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. మెడికవర్ హాస్పిటల్స్ జనరల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ ఆనంద్ మాలు , డైటీషియన్ శ్రీలేఖ పాల్గొని నిజామాబాద్ ప్రజలకు పలు సూచనలు జాగ్రత్తలను వెల్లడించారు. సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గి, తరచూ ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారైనా విటమిన్ డి, విటమిన్ బీ12, ఐరన్ మరియు హిమోగ్లోబిన్ శాతాన్ని పరిశీలించుకోవాలని అన్నారు. ప్యాక్ చేసిన, జంక్ ఫుడ్ మితిమీరిన ఉప్పు, నూనె, చక్కెర కలిగిన పదార్థాలను తగ్గించాలని సూచించానే.ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం లేదా నడక తప్పనిసరి అన్నారు.. డైటీషియన్ శ్రీలేఖమాట్లాడుతూ "పోషకాహారం అంటే ఖరీదైన ఆహారం కాదని, మనకు స్థానికంగా లభించే సహజ సిద్ధమైన పదార్థాలతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని" తెలిపారు. ప్రతిరోజూ ఆహారంలో పప్పు ధాన్యాలు, గుడ్లు, పనీర్, మొలకెత్తిన విత్తనాలు ఉండేలా చూసుకోవాలి అన్నారు. జొన్నలు, రాగులు, సజ్జలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని తెలిపారు. శాకాహారం , పండ్లను రోజువారీ భోజనంలో ఆకుకూరలు, తాజా కూరగాయలు ,కాల అనుగుణంగా లభించే పండ్లను తీసుకోవాలి అన్నారు. శరీరంలో విషపదార్థాలను



తొలగించడానికి ,జీర్ణక్రియ సులభతరం కావడానికి రోజుకు 2.5 నుండి 3 లీటర్ల నీరు తాగాలి అన్నారు.మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం తరపున సెంటర్ హెడ్ స్వామి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ ఆసుపత్రి ఎల్లప్పుడూ ముందుంటుందని, వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక పోషకాహార కౌన్సెలింగ్ హెల్ప్ డేస్క్ అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకుని నిరోగాత్మక సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం






బాల్కొండ, బతుకమ్మ :కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రజా ప్రభుత్వంతో సంక్షేమం అభివృద్ధి సాధ్యమని బాల్కొండ కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకొని అనేక సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందిస్తున్న సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన ర్యాలీ టిపిసిసి అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన సభలో డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ ముత్యాల సునిల్ లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రశాంత్ రెడ్డికి ప్రశాంతత దొరకడం లేదని కబ్జాలకు, కమిషన్లకు, దందాలకు అలవాటు పడ్డ వ్యక్తికి నిజాయితీగా ఉండాలని చెప్తే కష్టమవుతుంది అన్నారు. పది సంవత్సరాలు ఏలిన బిఆర్ఎస్ పార్టీ నియంతత్వాన్ని ప్రదర్శిస్తే ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛగా ప్రజలు తమ పనులు తాము చేసుకుంటున్నారు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, ఆర్థిక సాధికారత కోసం అమలు చేస్తున్న/ప్రవేశపెట్టిన ముఖ్యమైన పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు ఈ సందర్భంగా గత పది సంవత్సరాలు వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన దౌర్జన్యాలు ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శించారు.

# రాబోయే గణేష్ నవరాత్రులు - సైబర్ భద్రతతో జరుపుకుందాం

## కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, బతుకమ్మ:రాబోయే గణేష్ నవరాత్రులు -- సైబర్ భద్రతతో జరుపుకుందాం అని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పిలుపు నిచ్చారు. రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా "వినాయకుడు మనకు నేర్పే పాఠాలు -- సైబర్ విజ్ఞానం కలిగి ఉండండి" అనే సందేశంతో రూపొందించిన ప్రత్యేక సైబర్ అవగాహన పోస్టర్‌ను గురువారం కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... అనుమానాస్పద లింకులు,ఞ= కోడ్‌లు, న్యూలు, ఖూ× చెల్లింపుల విషయంలో అప్రమత్తంగా ఉండండి అని తెలిపారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు అందులో అనుమానాలు ఉంటే బ్యాంక్ లకు వెళ్లి నిర్ధారించుకోవాలని అన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయండి అని కోరారు. ముందుగా ఆలోచించండి... తర్వాత క్లిక్ చేయండి. మీ అప్రమత్తతే మీ సైబర్ రక్షణ కవచం అని అన్నారు.



ఈ నెల 8న హైదరాబాద్ లో జరిగే

# రెడ్ల నిరసన దిక్షకు తరలి రావాలి



నిజామాబాద్ సిటి, బతుకమ్మ: ఈ నెల 8న రెడ్డి కార్పొరేషన్ కు వెయ్యి కోట్ల నిధి తో పాటు వెంటనే పాలకవర్గం ఏర్పాటు చేయాలని వేలాదిమందితో...ఇందిరాపార్క్ హైదరాబాద్ లో జరుగబోయే " రెడ్ల నిరసన దీక్ష " కు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం నిజామాబాద్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో రెడ్ల నిరసన దిక్ష పోస్టర్ లను అవిష్కరించారు. ఈ సంధర్బంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మాటిచ్చి మరచి పోయిన రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేయడానికే నిరసన దిక్ష చేస్తున్నామని అన్నారు. స్వాతంత్రం వచ్చి నన్ను ఇప్పటివరకు కూడా పేరుకు రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నంత మాత్రాన మా సామాజిక వర్గానికి కావచ్చు అగ్రవర్ణ పేదలకు కావచ్చు ఒరిగిందేమీ లేదు అన్నారు. మా సామాజిక వర్గంలోని పేద రెడ్లకు కావచ్చు అగ్రవర్ణాల పేదల కావచ్చు న్యాయం జరగాలంటే రెడ్డి సామాజిక వర్గం ముఖ్యమంత్రి కాకుండా బీసీ సామాజిక వర్గానికి చెందినవారు కావచ్చు ఎస్సి సామాజిక వర్గ చెందిన వారు కావచ్చు ముఖ్యమంత్రిగా చేయాలని మేము ఈ సందర్భంగా మా అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నాం అన్నారు. ఈ మార్పు వల్ల మా పేద రెడ్లకు కావచ్చు అగ్రవర్ణ పేదలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అని తెలిపారు. రెడ్డి కార్పొరేషన్ తో పాటు రైతు భీమా పథకం కొనసాగించాలి. జుఔ పదిశాతం రిజర్వేషన్ ను అన్ని ప్రభుత్వ విభాగాల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, మన, మన పిల్లల భవిష్యత్ కోసమే చేస్తున్న దీక్ష కు మీ యొక్క జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి రెడ్డి కుటుంబం నుండి ఒకరు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదరీ సంజీవరెడ్డి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సుదర్శనరెడ్డి,రమేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ వాణి సాహితి విద్యానికేతన్ స్కూల్లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణ, రాధ గోపికల వేషధారణలు వేశారు. అనంతరం పాల ఉట్టిని కొట్టి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ లోగం నాగరాజు మాట్లాడుతూ.. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పండుగలు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ మహిళ సమాఖ్య జిల్లా సమావేశానికి మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలి





నిజామాబాద్ సిటి, బతుకమ్మ:ఈ నెల 6న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మాదిగ మహిళ సమాఖ్య జిల్లా సమావేశం జరుగుతుందని దానికి జిల్లాలోని మాదిగ మహిళలు తరలి రావాలని మాదిగ మహిళ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్ముట్టు పద్మ పిలుపు నిచ్చారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘం అయిన మాదిగ మహిళ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్ముట్టు పద్మ విలేఖరులతో మాట్లాడుతూ... ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు ,పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా మాధిగ మహిళ సమాఖ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా నిజామాబాద్ జిల్లా కు మాదిగ మహిళ సమాఖ్య కోర్ కమిటీ, జాతీయ,రాష్ట్ర,కమిటీ వారు వస్తున్నారని ఈ సమావేశాన్న విజయవంతం చేయాలని కోరారు..మహిళలకు అనేక రకాలుగా ఇబ్బందులు,సమస్యలున్న ఈ సమాజంలో మగ పెత్తనం చూపిస్తున్న ఈ సమాజంలో స్త్రీలకు మహిళలకు సమాన హక్కులు రావాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచి మహిళా బిల్లును మహిళలకు అనుకూలంగా తీసుకురావాల్సి ఉందన్నారు. రాజ్యాంగంలో పొందు పరిచిన విధంగా మహిళలకు సమాన హక్కులు రావాలని, మహిళలకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు కచ్చితంగా అమలు జరగాలని అభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహోన్నత ఉద్యమం ప్రారంభమైందని అన్నారు.. ఏదేమైనా మహిళా శక్తిని బలోపేతం చేయడానికి ఈ సమాజంలో ప్రతి ఒక్క మహిళలు ఎంఎంఎస్ సమావేశంలో భాగస్వామ్యం కావాలని గుర్తుచేశారు ఈ సమావేశంలో మహిళ సమాఖ్య జిల్లా నాయకురాలు సుధా మాదిగ,సుజాత, శీలం నీలా, నాగమణి, షహిని బేగం పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణలో శ్రద్ధ వహించాలి...

– డిఎల్పిఓ నాగరాజు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డు నిర్వహణలో శ్రద్ధ వహించాలని డిఎల్పిఓ నాగరాజు అన్నారు. గురువారం రుద్రూర్ మండల కేంద్రంలోని చిక్కడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డిఎల్పిఓ నాగరాజు సందర్శించారు. గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణలో ఎలాంటి జాప్యం ఉండరాదని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు. వీధుల్లో పర్యటించి పరిశుభ్రత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ నందు నిర్వహిస్తున్నటువంటి రికార్డుల నిర్వహణలో శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు సూచనలు చేస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శి సమయపాలన పాటిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్ మచుకూరి రమేష్, మిషన్ భగీరథ ఎఈ అజయ్, కార్యదర్శి గౌస్,వార్డు సభ్యులు గోపి, సాయిలు కారోబార్ అశోక్ తదితరులు ఉన్నారు.

## ఐదేళ్లయినా మారని సమాచార హక్కు బోర్డు

– లక్ష్మీదేవుపల్లి పంచాయతీ నిర్లక్ష్యం



బతుకమ్మ భిక్కనూరు: గ్రామ పంచాయతీల్లో పారదర్శకత కోసం ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం 2005 బోర్డు నామమాత్రంగా మారింది. అధికారులు బదిలీ అయి ఐదేళ్లు గడిచినా బోర్డుపై పాత అధికారుల పేర్లే దర్శనమిస్తున్నాయి.కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం లక్ష్మీదేవుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమాచార హక్కు బోర్డుపై అప్పటి అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లే ఉన్నాయి. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో పేర్లను అప్డేట్ చేయలేదు.దీంతో సమాచారం కోసం వచ్చే గ్రామస్తులు పాత నంబర్లకు ఫోన్ చేసి ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల ప్రకారం అధికారులు మారిన వెంటనే బోర్డును అప్డేట్ చేయాలి. కానీ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల 2005 చట్టం ఉద్దేశం నెరవేరడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, అన్ని గ్రామ పంచాయతీల్లో సమాచార హక్కు బోర్డులను అప్డేట్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ముప్కాల్, బత్కమ్మ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముప్కాల్ మండలంలోని రెంజర్ల గ్రామంలో గల విజ్ఞాన్ పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు కృష్ణుని వేషధారణలోను రాధా వేషధారణలోను ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల విద్యార్థుల సముఖంలో పుట్టి కొట్టే కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని చిన్న పిల్లలు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా సిద్దు రావణ్ నియామకం



హైదరబాద్, బతుకమ్మ:భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా సిద్ధు రావణ్ నియమితులయ్యారు. భీమ్ ఆర్మీ చీఫ్, ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్, జాతీయ అధ్యక్షులు వినయ్ రతన్ సింగ్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. తనను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు భీమ్ ఆర్మీ జాతీయ నాయకత్వానికి సిద్దు రావణ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కాన్షీరామ్ తదితర మహాపురుషుల ఆశయాల సాధన కోసం భీమ్ ఆర్మీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. బహుజన రాజ్యాధికారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని బహుజనుల అడ్డాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, రానున్న కాలంలో తెలంగాణను నీలి జెండా రాష్ట్రంగా మార్చే దిశగా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని సిద్దు రావణ్ అన్నారు. తనపై నమ్మకంతో జాతీయ నాయకత్వం అప్పగించిన ఈ బాధ్యతను నమ్మకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. తెలంగాణలో భీమ్ ఆర్మీని మరింత బలోపేతం చేసి, బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతామని సిద్దు రావణ్ స్పష్టం చేశారు.


भीम आर्मी भारत एकता मिशन

BA/HQ/14/2026

दिनांक 03.09.2026

नियुक्ति पत्र / APPOINTMENT LETTER

+91 6305493887

State Convener (Telangana)

VINAY RATAN SINGH

## గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా

## డీజేలకు అనుమతి లేదు

సదాశివనగర్ సిఐ వీరయ్య



సదా శివ నగర్, బతుకమ్మ:అ నెల 14 నుంచి జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా డిజేల కు పోలిస్ శాఖ అనుమతులు ఇవ్వడంలే దని నిర్వహకులు గమనిం చాలని సదాశివ నగర్ సిఐ వీరయ్య తెలిపారు. గురు వారం కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ సర్కిల్ పరిధిలోని సదాశివ నగర్, గాంధారి, తాడ్వాయి మండల డీజే నిర్వాహకులకుతో సమావేశం నిర్వహించారు. ఈసంధర్భంగా సిఐ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే అనుమతి లేదని ఎవరైనా డీజే నిర్వాహకులు పోలీస్ సూచనలు పాటించకుండా డీజే పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు ప్రతి ఒక్కరు డీజే నిర్వాహకులు సూచనలు వర్తిస్తాయని సదాశివ నగర్ సిఐ వీరయ్య తెలిపారు

## తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారం అందుకున్న

## గవర్నర్ సంయుక్త కార్యదర్శి

హైదరాబాద్,బతుకమ్మ:ప్రతిష్ఠాత్మక తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారం ను తెలంగాణ గవర్నర్ సంయుక్త కార్యదర్శి, సీనియర్ గ్రూప్-1 అధికారి శశికిరణ్ కొమాండూర్ అందుకున్నారు. ప్రముఖ కవి, తెలంగాణ గవర్నర్ సంయుక్త కార్యదర్శి, సీనియర్ గ్రూప్-1 అధికారి శశికిరణ్ కొమాండూర్ రచించిన పద్య మహాకావ్యం 'శ్రీమద్రామాయణం' ప్రతిష్ఠాత్మక 2024 సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారానికి ఎంపికైంది. హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం డా. ఎన్.టి.ఆర్. కళాభవన్‌లో గురువారం నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్ డా. నందిని సిధారెడ్డి శశికిరణ్ కొమాండూర్‌కు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మరో తొమ్మిది మంది ఉత్తమ రచయితలకు కూడా సాహితీ పురస్కారాలను అందజేశారు. రామాయణ ఇతివృత్తాన్ని పద్య మహాకావ్యంగా మలిచిన లి'శ్రీమద్రామాయణం'లికు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం తెలుగు సాహిత్య రంగంలో విశేష గుర్తింపుగా నిలిచింది.




## తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా

## జి.జి. కళాశాల లెక్చరర్ ల ఎంపిక





నిజామాబాద్, బతుకమ్మ:2026-27 విద్యాసంవత్సరం తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులు గా గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా.కె. రంజిత (కామర్స్), డా. పి. రామకృష్ణ (భౌతిక శాస్త్రం) ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. రామ్ మోహన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ కళాశాల విద్య కమిషనర్ గురు వారం వెల్లడించిన ఉత్తర్వుల్లో జిజి కళాశాల అధ్యాపకులు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఉత్తమ లెక్చరర్ లుగా ఎంపికైనా డా.కె. రంజిత ,డా. పి. రామకృష్ణ లను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రంగరత్నం, టీయూ ఈసి మెంబర్ దండు స్వామి, భరత్ రాజ్, వినయ కుమార్, ఏవో రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయ్ భాస్కర్, అభినందనలు తెలిపారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడం మానుకోవాలి..

## బికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల కిషన్ డిమాండ్





ఇందల్వాయి సెప్టెంబర్ 3 బతుకమ్మ :తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు దూసుకుపోతున్న తరుణంలో ప్రభుత్వం పై బి ఆర్ ఎస్, బిజెపి పార్టీ నేతలు విమర్శలు చేయడం మానుకోవాలని ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల కిషన్ సూచించారు, ఈ మేరకు ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అభివృద్ధిపై చర్చించారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ప్రతిపక్ష హోదాలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం సచివాలయానికి రావడం మర్చిపోయారని ఆరోపించారు, ప్రతిపక్ష హోదాలో ఉండి అసెంబ్లీ సమావేశాలు రాకపోవడంపై ఆయన తీవ్రంగా ఖండించారు, అసెంబ్లీ సమావేశాలకు రాకుండానే సుమారు 21 కోట్లు జీతం ప్రభుత్వ అలవెన్స్ ల ద్వారా కేసీఆర్ లబ్ధి పొందాలని గుర్తు చేశారు, ప్రజా సమస్యలపై అసెంబ్లీకి రాకుండానే 21 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన ఆరోపించారు, గత పది ఏళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ సంపాదించిన సొమ్మును నేటికీ అన్నా చెల్లెలు పంచుకోవడంలోనే బిజీగా ఉన్నారని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితక్క నిజామాబాద్ వేదికగా ప్రకటించినప్పటికీ బి ఆర్ ఎస్ పార్టీలో చలనం లేకపోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, తక్షణమే పార్టీ నాయకులు 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుకోవాలని సూచించారు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటును, ఫ్రీ బస్సును టిఆర్ఎస్, బిజెపి నాయకులు వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు, తక్షణమే ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఫ్రీ కరెంటును ఫ్రీ బస్సును స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరలు అందిస్తున్న విషయం పై ఆయన మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చినటువంటి బతుకమ్మ చీరలు కేవలం వరి కోసం వాడుకున్నారు తప్ప ఏనాడు మహిళలు కట్టుకున్న దాఖలలు లేవన్నారు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ ప్రతి ఒక్కరూ కళ్లకు అద్దుకొని స్వీకరిస్తున్నారని గుర్తు చేశారు, ఇందులో టిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకుల అక్కాచెల్లెళ్లతో పాటు సతీమణులు సైతం ఉన్నారని ఆయన గుర్తు చేశారు, విలేకరుల సమావేశంలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు మోత్కూర్ నవీన్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ నాయక్, మైపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్ఐసి గంగాధర్, జిల్లా బంజారా సేవా సంఘం నాయకులు భానోత్ మోతిలాల్, గన్నారం మాజీ ఉప సర్పంచ్ బైరయ్య తదితరులు ఉన్నారు

# బీడి కార్మికుల వేతన కష్టాలు

**ఎడాధి కాలంగా కూలీ డబ్బులు చెల్లించని యాజమాన్యం కార్మిక శాఖ కమీషనర్‌కు పిర్యాదు చేసిన తీరని వేతన కష్టాలు**






నిజామాబాద్, బతుకమ్మ:
నిజామాబాద్, సిద్ధి పేట్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక బీడి కంపెనిలో పని చేస్తున్న బీడి కార్మికులకు వేతనలు సమయానికి అందక పస్తులు ఉంటున్నారు. తెలంగాణలోని నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల్, సిద్దిపేట్, రాజన్న సిరిసిల్లా కేంద్రాలలో బీడి సెంటర్ లలో పనిచేస్తున్న దాదాపు 25 వేల మంది బీడి కార్మికులకు ఎడాధి కాలంగా వేతనాలు ఇవ్వలేదు. మహారాష్ట్రలోని పుణే ప్రధాన కార్యాలయం కేంద్రంగా బీడి పరిశ్రమను నిర్వహిస్తున్న యాజమాన్యం కారణంగా టెకే దార్లకు 14 నెలలుగా, బట్టి, చాటన్ కార్మికులకు 5 నెలలుగా వేతనాలు లేవు. ప్రతి సెంటర్ లో దాదాపు నెలకు 1.25 లక్షల షేర్ల బీడిలు తయారు జరిగే పరిశ్రమను నమ్ముకుని 10 బీడి సెంటర్ లలో పని చేస్తున్న బీడి కార్మికుల ఆకలి కేకలు పెరిగాయి. బీడిలు చూడితేనే 1000 బీడిలకు రూ.275 రూపాయలు( పిఎఫ్, ఇఎస్ఐ కటింగ్ లు పోను రూ.250) చెల్లిస్తున్నారు. టెకెదార్లకు కమీషన్, బట్టి కార్మికులు, చాటన్ కార్మికులకు రూ.15 వేం లనుంచి 25 వేల వేతనలు అందాలి. కాని ఎడాధి కాలంగా బీడి కార్మికులకు ప్రధానంగా మహిళలు ఎడాధి కాలంగా తాము బీడిలు చూట్టిన దానికి డబ్బులు ఇవ్వకుండా వేదిస్తుండటం పట్ల అవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై రెండు రోజుల క్రితం కార్మిక శాఖ కమీషనర్, పిఎఫ్ అధికారులకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు.ఉత్తర తెలంగాణలో బీడీ పరిశ్రమకు పుట్టిల్లు. అందునా నిజామాబాద్ జిల్లా బిడి కార్మికులు లక్షల్లో ఉన్నారు. ఇక మహారాష్ట్ర , గుజరాత్ , తెలంగాణకు చెందిన కోందరు వ్యక్తులు బీడి పరిశ్రమను నెలకోల్పి మహిళలకు, కార్మికులకు ఉపాధినిస్తున్నమని చెబుతు కోట్లకు పడగలేత్తారు. కానీ బిడీ కార్మికుల బ్రతుకులు మాత్రం పోగచూరిపోతున్నాయి. ఇప్పటికే బీడి కట్టాలపై పుర్రేబోమ్మలను ముద్రించిన తరువాత బీడిల అమ్మకాలు తగ్గాయి. ఒకప్పుడు మహిళలు ఇంటివద్ద ఉండి బీడిలను చుట్టి గౌరవ ప్రధంగా సంపాధించుకునేవారు. పుర్రే బోమ్మల ముద్రణతో బీడి కార్మికులకు పనిదినాలు తగ్గాయి. రెగ్యూలర్ కార్మికులకు ఓక రేట్, వర్ధి బీడి కార్మికులకు మరో రేట్ తో బీడిలను చేపించడం మొదలు పెట్టాయి యాజమాన్యాలు. దానితో కార్మికులకు పనిదినాలు తగ్గింది. బీడి పరిశ్రమను నమ్ముకున్న మహళ కార్మికులకు, టెకే దార్లకు, చాటన్ కార్మికులకు, బట్టి కార్మికులకు పనులు లేకుండా పోయాయి. బీడి పరిశ్రమ పెట్టిన బడా బాబులు కోట్లను సంపాధించి ఆస్తులను పెంచుకుంటున్న బీడి కార్మికులకు చెల్లించాల్సిన డబ్బుల విషయంకు వచ్చే సరికి చేతులేత్తుస్తున్నారు.ఎడాధి కాలంగా బీడి కార్మికులకు తాము చేసిన పనికి ప్రతిపలం దక్కకుండా పోయిన కార్మిక సంఘాలు ఎమిచేస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. దాదాపు 25 వేల వరకు కార్మికులు పస్తులుంటుంటే కార్మిక శాఖాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని వాదనలు ఉన్నాయి. బీడి కార్మికుల కష్టాలను తీరుస్తామని,కార్మికులకు కోసం పోరాడుతున్నమనే కార్మిక సంఘాలు ప్రతి ఎడాధి తుతు మంత్రంగా పెరిగిన రూపాయి పెంపుదల మాటున వెలాది రూపాయాలను యాజమాన్యాలతో లాలూచిపడి పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కార్మిక శాఖ గుర్తింపు ఉన్న కార్మిక సంఘాలు, గుర్తింపు లేని కార్మిక సంఘాలు విదికోక్కటి ఉన్న కార్మికుల అర్తనాదాలు కనిపించడం లేదా అనే ప్రశ్న తలేత్తుతుంది. బీడి కార్మికుల అర్ధిక ఇబ్బందులు, అప్పు సప్పు చేసి జీవితాలను గడుపుతుంటే బీడి పరిశ్రమ యాజమాన్యాం మాత్రం చీమకుట్టినట్టయిన లేదు. కోందరు మాత్రం స్థానికంగా అధికారుల తప్పిదం వలననే వేతనాలు, కార్మికుల కూలీ డబ్బులు చెల్లించలేదని అంటున్నారు. ఈ విషయంలో కార్మిక శాఖాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వెచి చూడాలి.




# గ్రామగ్రామాన బూత్ స్థాయిలో సేవా సంకల్ప అభియాన్ నిర్వహించాలి

కామారెడ్డి, బతుకమ్మ: ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు ప్రతి గ్రామ గ్రామాన బూత్ స్థాయిలో సేవా సంకల్ప అభియాన్ నిర్వహించాలి అని బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చిన్న రాజులు కార్యకర్తలకు సూచించారు. గురువారం భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నేరేంద్ర మోదీ ప్రజా సేవలో 25 యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ గుజరాత్ ముఖ్య మంత్రిగా 13 సంవత్సరాలు, భారత ప్రధానిగా 12 సంవత్సరాలు మొత్తం 25 సంవత్సరాల కాలం నిర్విరామంగా ఒక్క రోజు కూడా సెలవు లేకుండా ప్రజా సేవకి అంకితం అయిన నరేంద్ర మోదీ సేవ సంకల్పానికి ప్రతీక అన్నారు. బీజేపీ దేశ వ్యాప్తంగా ఆయన పుట్టిన రోజు ఈ నెల సెప్టెంబర్ 17 నుండి వచ్చే నెల అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప అభియాన్ పేరిట కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ సూచించిందని తెలిపారు. అందులో భాగంగా కామారెడ్డి జిల్లా లో కూడా అన్ని మండలాల్లో గ్రామగ్రామాన బూత్ స్థాయిలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూచించిన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.




## రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడు

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్...

### – వర్నిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా...



రుద్రూర్(వర్ని), బతుకమ్మ న్యూస్ : వైఎస్ రాజశేఖరరెడ్డి తర్వాత రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని బాన్సువాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాజీ రెడ్డి గోవర్దన్ అన్నారు. గురువారం వర్ని మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నాలో మాజీ ఎమ్మెల్యే బాజీ రెడ్డి గోవర్ధన్ పాల్గొని మాట్లాడారు.. వైఎస్ రాజశేఖరరెడ్డి తర్వాత రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. నిజాంసాగర్ ప్రధాన కాలువల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఆయన కృషి ఫలితంగానే బాన్సువాడ ప్రాంతంలోని రైతులకు నిజాంసాగర్ నీటిని మరింత విస్తృతంగా వినియోగించుకునే అవకాశం లభించిందన్నారు. సాగునీటి వనరుల అభివృద్ధితో ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. అదేవిధంగా కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, నాయకులు అంజిరెడ్డి, ఎజాజ్, రుద్రూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గాండ్ల మధు, సిరిగిరి శేఖర్, జువ్వల శ్రావణ్, శివ, వర్ని, చందూర్, బాన్సువాడ, బీర్కూర్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దావఖానలో సిబ్బంది ఇష్టారాజ్యం...

### – సమయపాలన పాంటించడం లేదంటూ గ్రామస్థుల ఆరోపణ..

### – పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు....




రుద్రూర్ (మోస్రా), బతుకమ్మ న్యూస్ : మోస్రా మండలంలోని చింత కుంట గ్రామంలో గల పల్లె దావఖానలో సిబ్బంది సరైన సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు అస హనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ గంగాధర్, వర్ని మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ సాయ గౌడ్ లు మాట్లాడుతూ.. పల్లె దావఖానాలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, దీంతో ప్రజలు చికిత్సల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విధిగా సమయానికి రావడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండి తమ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు.




## నిజామాబాద్ నగరంలోని

# నల్ల పోచమ్మ ఆలయంలో చోరీ

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓల్డ్ నాగారంలోని నల్ల పోచమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ఆలయంలోకి చొరబడి, ఆలయంలో ఉన్న ఇనుప పెట్టెను దొంగిలించారు. ఆ ఇనుప పెట్టెలో సుమారు రూ.9,000/- నగదు ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసింది.ఈ ఘటనపై ఫిర్యాదు అందడంతో 5వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# జుక్కల్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

జుక్కల్, బతుకమ్మ : కిరాణా దుకాణాలు, అయిల్ మిల్లులకు,హోటల్ లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, బేకరీ లకు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుంటే చర్యలు తప్పవని కామారెడ్డి ఆహార భద్రతాధికారి విక్రమ్ హెచ్చారించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా జుక్కల్ పట్టణంలో ఆహార భద్రతాధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఆహార భద్రతాధికారి విక్రమ్ ఆధ్వర్యంలో కిరాణా, డిస్ట్రిబ్యూషన్ షాపులు, బేకరీలు, స్వీట్ షాపులను పరిశీలించారు.తనిఖీల్లో పలు ఆహార వ్యాపార సంస్థలు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండానే నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కొన్ని ఆహార ఉత్పత్తులపై లేబులింగ్ నిబంధనలు పాటించకపోవడం, తయారీ తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్ తదితర వివరాలు లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వ్యాపారులను ఆదేశించారు. బేకరీల్లో అపరిశుభ్ర వాతావరణం ఉన్నట్లు గుర్తించిన అధికారులు నిర్వాహకులకు మెరుగుదల నోటీసులు జారీ చేశారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయ సమయంలో పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆహార భద్రతాధికారి విక్రమ్ మాట్లాడుతూ.. ప్రతి ఆహార వ్యాపార సంస్థ తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ పొందాలని సూచించారు. ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై తయారీ తేదీ, గడువు తేదీ, ఎఫ్ఎస్-ఎస్ఏఐ నంబర్ వంటి వివరాలు స్పష్టంగా ఉండేలా చూడాలన్నారు.జిల్లాలో ఆహార వ్యాపార సంస్థలపై తనిఖీలు కొనసాగుతున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని విక్రమ్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. వ్యాపారులు అధికారుల సూచనలు పాటిస్తూ పరిశుభ్రతా ప్రమాణాలతో నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని కోరారు.





# మైనర్ లు డ్రైవింగ్.. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

రామారెడ్డి , బతుకమ్మ:: విద్యార్థులు సామాజిక మాధ్యమాలను వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, మైనర్ డ్రైవింగ్, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, మోసాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. రామారెడ్డి మండలం రెడ్డిపేట్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో వివిధ సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు, రామారెడ్డి ఎస్ఐ మురళి సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మైనర్లపై జరిగే నేరాలు, మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాలపై విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్,



ఫేస్‌బుక్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారినపడితే 1930, మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం కోసం 1908, మహిళల భద్రత కోసం షీ టీమ్ 8712686094, అత్యవసర పరిస్థితుల్లో 100/112కు ఫోన్ చేయాలని తెలిపారు. చిన్న పొరపాట్లు జీవితాలపై తీవ్ర ప్రభావం చూపు తాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచ నలు పాటిస్తూ మంచి లక్ష్యంతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. మూఢనమ్మకాలను విశ్వసించకుండా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ఎలాంటి చిన్న నేరానికీ పాల్పడవద్దని పోలీసులు అవగాహన కల్పించారు. పోలీసు కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషారావు, పోలీసు సిబ్బంది ప్రభాకర్, సాయిలు మాటలు, పాటల ద్వారా సందేశాన్ని అందించారు.మానవ అక్రమ రవాణాపై పీసీ రాజేందర్ వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవినీతి బాగోతం

- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిధులు దుర్వినియోగం ..

- బయటపడుతున్న అక్రమాలు ...





రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ప్రాథమిక సహకార సంఘాలు (పీఏసీఎస్‌లు) అవినీతి, అక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. రైతులకు చేయూతనివ్వాల్సిన పీఏసీఎస్‌లు వారిని దోచుకుంటున్నాయి. ఉన్నతాధికారులు సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది. రుద్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో భారీ ఎత్తున నిధుల దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. మార్చ్ 31వ తేదీన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద 92 వ మహాజనసభ ఏర్పాటు చేశారు. జమ ఖర్చుల లెక్కల్లో తేడా రావడంతో రైతులు అక్కడ ఉన్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంబర్ సింగ్, ప్రస్తుతం ఉన్న సేక్రటరీ గంగాధర్ ను రైతులు నిలదీశారు.

- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిధులు దుర్వినియోగం ...

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కొందరు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నిధులు దుర్వినియోగం చేశారని రైతులు ఆరోపించారు. గతంలో విధులు నిర్వహించిన సెక్రటరీ లక్ష్మణ్ ను పిలిపించి నిధుల దుర్వినియోగం పై రైతులు ఆరా తీయడంతో ఏప్రిల్ 8 వ తేదీన సమావేశం ఏర్పాటు చేసి సహకార సంఘానికి సంబంధించిన నిధుల గురించి పూర్తి వివరాలు తెలుపుతానని గతంలో విధులు నిర్వహించిన సైక్రటరీ లక్ష్మణ్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిధుల దుర్వినియోగంపై అధికారులు ఆడిట్ నిర్వహించారు. సహకార సంఘంలో నిధులు దుర్వినియోగం పై నోటీసులు వచ్చినా కూడా అవినీతి బాగోతం ఎక్కడ బయట పడుతుందోనని సెక్రెటరీతో పాటు సహకార సంఘ డైరెక్టర్లు రైతులకు చూపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు మాత్రం చీమకుట్టినట్లుగా కూడా లేదని రైతులు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా, వ్యవసాయ సహకార సంఘంలో సిబ్బందికి పీఎఫ్ డబ్బులు కూడా ఇవ్వడం లేదని, పీఎఫ్ డబ్బులు కూడా మాయం చేశారని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం పై లెక్కలు చూపిస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.



# 36 గంటల్లో దోపిడీ కేసు ఛేదన

## ముగ్గురిని అరెస్ట్... సోత్తు రికవరి

## చాకచక్యంగా వ్యవహరించిన నాగిరెడ్డిపేట పోలీసులు







నాగిరెడ్డిపేట్, బతుకమ్మ:నాగిరెడ్డిపేట పోలీసులు పక్కా సమాచారంతో చాక చాక్యంగా వ్యవహరించి కేవలం 36 గంటల వ్యవధిలోనే దంపతుల దోపిడీ కేసును ఛేదించారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. గత నెల 31న గోపాల్‌పేట్‌లోని దత్తు హాస్పిటల్ ఎదుట పోచమ్మర గ్రామానికి చెందిన దంపతులను ముగ్గురు నిందితులు మాయమాటలు చెప్పి, బెదిరించి వారి వద్ద ఉన్న 12 తులాల వెండి గొలుసు, రూ.15,000 నగదును లాక్కుని స ా ్ర ట ీ ్ వ ర ా ర య ్య ా ర ం. బాధితుల ఫిర్యాదు మేరకు నాగిరెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసి తీవ్రంగా గాలించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాజారెడ్డి, నాగిరెడ్డిపేట ఎస్ఐ భార్గవ్ గౌడ్ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, నిందితుల కదలికలను నిరంతరం పర్యవేక్షించారు. సెప్టెంబర్ 2న నిందితులు నాగిరెడ్డిపేట వైపు వస్తున్నట్లు అందిన పక్కా సమాచారంతో పోచారం చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.15,000 నగదు, 12 తులాల వెండి గొలుసు, జూపిటర్ స్కూటీ, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని, సీసీ కెమెరాలను ఉపయోగిస్తూ కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, నాగిరెడ్డిపేట ఎస్ఐ భార్గవ్ గౌడ్ మరియు పోలీస్ సిబ్బందిని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు

# నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ



నందిపేట్ బతుకమ్మ.భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం రోజున నందిపేట్ మండల కేంద్రం లోని నంది విగ్రహం వద్ద నిర్వహించిన రైతు సదస్సులో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పాలొగొన్నారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దుర్మార్గ పాలనకు నిరసనగా ఆరు గ్యారెంటీలు 420 హామీలు 13 డిక్లరేషన్లు పెట్టి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి చేస్తున్న దుష్టపాలన నిరసిస్తూ రైతులకు చేస్తున్న అన్యాయానికి నిరసనగా రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహింస్తునాం . రైతులకు మూడు పంటలకు రైతుబంధు ఇస్తానని మోసం చేసి మూడు సంవత్సరాల లో ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వకుండా రైతు బీమా ప్రీమియం కట్టకుండా నాణ్యతలేని కరెంటు సరైన సమయంలో విత్తనాలు ఇవ్వకుండా కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు మిల్లర్ల దోపిడీ ప్రభుత్వ అవినీతి 45 టీఎంసీల నీళ్లు ఉన్న శ్రీరామ్ సాగర్ గుత్ప నీటిని విడుదల చేయకుండా ఒక సైకో మనస్తత్వంతో కాలేశ్వరం పంపులు ఆన్ చేయకుండా నీటిని ఆంధ్ర పొలాలకు వదిలిపెడుతూ చంద్రబాబు అడుగులకు మడుగులొత్తుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నాయకులను తరిమికొట్టి వారికి బుద్ధి చెప్పాలని అని కోరాడు . ఈ కార్యక్రమంలో నిజామాబాదు జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు విఠల్ రెడ్డి, నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ వెల్మల్ రాజన్న బాలగంగాధర్ బాబు రాజ్ బొడ్డు రాజశేఖర్ సాయన్న ఆర్మూర్ నియోజకవర్గ తాజా మాజా జెడ్పిటిసిలు సర్పంచులు తాజా మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్



ఇందల్వాయి సెప్టెంబర్ 3 బతుకమ్మ
రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ ఆరోపించారు, ఈ మేరకు ఇందల్వాయి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యూరియా కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు, అలాగే రైతులకు రుణమాఫీ సైతం ఇవ్వడం లేదన్నారు, రైతు బీమాను సైతం సద్వినియోగం చేసుకోవడానికి అవకాశం లేకుండా చేసిందని టిఆర్ఎస్ నాయకులు పులి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చింతల దాసు ఆరోపించారు, రైతు భరోసా పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు, రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగాదాస్ స్పష్టం చేశారు, ధర్పల్లి జాతీయ రహదారిని ఈ సందర్భంగా ముట్టడించారు, ఎస్సై సుమలత ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన కారులను సముదాయించి ఆందోళనను విరమించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుమలత తెలిపారు



## ఫారిన్ కాంట్రిబ్యూషన్ అమెండ్మెంట్ బిల్ జాయింట్ కమిటీ సభ్యుడుగా అర్వింద్ ధర్మపురి

ఈ మేరకు గురువారం లోక్‌సభ విడుదల చేసిన అధికారిక బులెటిన్‌లో జాయింట్ కమిటీ సభ్యుల జాబితాలో అర్వింద్ ధర్మపురి పేరు నమోదైంది. ఈ కమిటీలో లోక్‌సభ, రాజ్యసభకు చెందిన మొత్తం 31 మంది సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కీలకమైన బాధ్యతను నిర్వర్తించే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోదీకి , లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకి కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రయోజనాలు, జాతీయ భద్రత, పారదర్శకత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని బిల్లుపై జాయింట్ కమిటీలో సమగ్రంగా చర్చించి, తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని అర్వింద్ ధర్మపురి తెలిపారు. నిజామాబాద్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్లమెంటులో ప్రజా సమస్యలతో పాటు దేశ ప్రయోజనాలకు సంబంధించిన ప్రతి అంశంపై మరింత బాధ్యతతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు



LOK SABHA

BULLETIN - PART II

(General Information relating to Parliamentary and other matters)

MEMBERS

LOK SABHA

RAJYA SABHA

### ఈ నెల 5, 6, 12, 13 తేదీల్లో

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు

మొదటి విడతగా 5, 6 తేదీలలో, రెండవ విడతగా 12, 13వ తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కొనసాగుతుందన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీూ) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని, ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# జీవన శైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, చికిత్స పెంచండి





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జీవనశైలి వ్యాధుల పై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని, సమీక్ష ను నిర్వహించడానికి డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ వైద్యులు డాక్టర్ అబ్దుల్ వాసి ముఖ్యఅతిథిగా విచ్చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్వాసి మాట్లాడుతూ జీవనశైలి వ్యాధులు ముఖ్యంగా హైపర్ టెన్షన్, మధుమేహం, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఆరోజు ఉప కేంద్రాల వారిగా గ్రామాల వారిగా ప్రతి ఒక్కఆశ ప్రతిరోజు పదిమంది 30 సంవత్సరాల పైబడిన వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు యితే జిల్లావ్యాప్తంగా పెండింగ్ స్క్రీనింగ్ ఈ నెల చివరి వరకు పూర్తి చేయవచ్చన్నారు. 30 సంవత్సరాల పైబడిన వారిలో 26% గుండెజబ్బుల కోసం 13 శాతం మధుమేహం వ్యాధిగ్రస్తులు ఉంటారని , మొత్తం పాపులేషన్ లో 56 శాతం 36 సంవత్సరాల పైబడిన వారు ఉంటారని వారికి నిర్ధారణ పరీక్షలు పూర్తిచేసి చికిత్స ప్రారంభించాల న్నారు. అదేవిధంగా ఈపాటికే ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న పాజిటివ్ కేసులుఅన్నింటిని ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అబా కార్డుల కొరకు ఇంకా నమోదు చేయని వారు 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య ఉపకేంద్రస్థాయిలో ప్రతినెల 5వ తేదీ లోపు నమోదు చేయాలన్నారు. ఇంకా హైపర్ టెన్షన్ మరియు డయాబెటిస్ ట్రీట్మెంట్ ప్రోటోకాల్ పై వివిధ పీ హెచ్ సి ల వైద్యాధికారులకు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ జీవన శైలి వ్యాధులతో పాటు మిగతా జాతి ఆరోగ్య కార్యక్రమాల ను ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్య సేవలు, క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలను విస్తృతంగా నిర్వహిస్తూ నూతన కేసులకు చికిత్స అందించాలని, వివిధ శాఖల సమన్వయంతో, మరియు మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్ సహకారం తో టీబీ ఎంబీఏ కార్యక్రమాన్ని ప్రతి పీహెచ్సీ స్థాయిలో పోషణ కిట్లను క్షయ వ్యాధి గ్రస్తులకు అందించడం, పోషకాహారం కోసం క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా ఇచ్చే వెయ్యి రూపాయలను అందించే డిబిటీ ని 100% పూర్తి చేయాలన్నారు. ఈ ఆరోగ్యాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఈ ఔషధీలో అవసరమైన మరియు పంపిణీ చేసిన ఔషధాలను నమోదు చేయాలని అన్నారు. వ్యాధినిధులకు టీకాలను ప్రతి పీహెచ్సీలో నిర్వహించే 100% పూర్తి చేయాలని, హెచ్పివి వ్యాక్సినేషన్ ను అర్హులైన 14 సంవత్సరాల బాలికలు అందరికీ అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ అశోక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్, పివో ఎన్ సి డి డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవ్య, ఎన్సిడి కోఆర్డినేటర్ వెంకటేష్, డిహెచ్ఈ ఘనపూర్ వెంకటేశ్వర్లు, డిడిఎం నారాయణ, డిపిఓ విశాల, వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగల దొంగతనం







### పట్టుబడ్డ లైన్ మెన్, ఏఎల్ఎం

### రాత్రి దొంగిలింపు - ప్రొద్దున బిగింపు

### విచారణ జరిపిన అధికారులు

ఆర్మూర్,బతుకమ్మ: కంచే చేను మేసిన చందంగా తయారయ్యింది విద్యుత్ శాఖా పరిస్థితి. వినియోగదారులకు సంబంధించి ఏ పని చేసిన మామూళ్ళు ఇస్తేనే చేస్తారు. ఇవి సరిపోవంటు దొంగతనాలు మొదలెట్టినట్లు కనబడుతోంది. తను పని చేసే చోట గాకుండా మరో గ్రామంలో దొంగతనం చేయడం శాఖా విస్తుపోయేలా చేసింది. వివరాల్లోకి వెళ్తే... నిజామాబాద్ జిల్లాలోని పెర్కిట్ సెక్షన్ లో పని చేసే లైన్ మెన్ రాజశేఖర్ రెడ్డి, జూనియర్ లైన్ మెన్ అరుణ్, బాల్కొండ సెక్షన్ లో గల శ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం చీకటి పడ్డ తర్వాత విద్యుత్ తీగలను (అల్యూమినియం) దొంగతనం చేసారు. స్తానికులు గమనించి, ఈ రాత్రి వేళ విద్యుత్ పనులు చేస్తున్నది ఎవరని చూస్తే తమ గ్రామం లైన్ మెన్ కాదని తెలుసుకొని స్థానిక సర్పంచ్ ను పిలిపించారు. విద్యుత్ స్థంబాలకు ఉన్న తీగలను (వైర్లను) విప్పుతుండగా సర్పంచ్, గ్రామస్తులతో కలిసి పట్టుకున్నారు. రాత్రి వేళ తీగలను విప్పడంతో దొంగతనానికి వచ్చిన విద్యుత్ ఉద్యోగుల నుంచి వారి గుర్తింపు (ఐడి) కార్డులతో పాటు వారు విప్పేసిన తీగలను సర్పంచ్, స్తానికులు తీసుకున్నారు. మరునాడు (గురువారం) ఉదయం విద్యుత్ స్తంబాల నుంచి విప్పిన తీగలను దొంగతనానికి పాల్పడిన వారు కూలీలను తీసుకొచ్చి బిగించినట్లు తెలిసింది. దీనిపై వివరణ కోసం పెర్కిట్ ఏడిఈకి ఫోన్ చేయగా స్పందించకపోవడంతో, బాల్కొండ ఏఈ కి ఫోన్ చేయగా దొంగతనం చేసిన ఘటనపై డిఈఈ, ఏడిఈ విచారణ జరిపి వెళ్ళారని తెలిపారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి

### ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి





బాన్సువాడ బతుకమ్మ : అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అధికారులను సూచించారు. నసురుల్లాబాద్ మండలం కాంశెట్ పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు తన చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం లబ్దిదారులతో మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత, సమర్థత పెరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్న పోచారం.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎస్ఆర్ఆర్కే డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ.

ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే పోచారం డ్యాన్స్ స్టెప్పులు వేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ "చదువే సర్వస్వం.. చదువే సంపద" అని అన్నారు. మధ్యతరగతి, పేద కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ఎస్ఆర్ఆర్కే డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీలో సుమారు 930 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందడం సంతోషకరమన్నారు. తాను 1994లో ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వ్యవసాయం, విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నానని తెలిపారు. కేవలం 210 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఎస్ఆర్ఆర్కే డిగ్రీ కళాశాల నేడు వేలాది మంది విద్యార్థులకు విద్యను అందించే స్థాయికి ఎదిగిందన్నారు. ఈ కళాశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. బాన్సువాడలో విద్యార్థుల కోసం ఉర్దూ మీడియం డిగ్రీ కళాశాల కూడా అందుబాటులో ఉండటం ప్రత్యేకత అని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల్లో ప్రతి విద్యార్థికి అవసరమైన స్థాయిలో లెక్చరర్లు అందుబాటులో ఉండకపోవచ్చని, ప్రభుత్వం ఆధ్వర్యంలోని విద్యా సంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే పోచారం ఆకాంక్షించారు. బాన్సువాడ ప్రాంతంలో విద్యా రంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 34 కళాశాలల్లో సుమారు 16 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.